# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

శనివారం 1, ఏప్రిల్, 2023 8 పేజీలు


## పది పరీక్షలను జిల్లాలో సజావుగా నిర్వహించాలి




జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు 2లో..

## రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 32

సహర్

ఉ॥ 04 : 42



# అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ అధికారుల

# వసూళ్ల దందా

**ముడుపులు ఇస్తేనే ఉద్యోగం, సరుకుల పంపిణీ**

**టీచర్ల నుంచి రూ.1000, ఆయా నుంచి 500 వసూళ్లు**




2 లో..

ఖానాపూర్, ప్రభాతవార్త : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని ఐసిడిఎస్ అధికారుల అవినీతికి అదుపులేకుండా పోయింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారం, పనితీరును పరిశీలించాల్సిన ఐసిడిఎస్ అధికారులు వీటిని పక్కనపెట్టి వసూళ్ల దందాకు పాల్పడుతున్నారు. నిర్మల్ జిల్లాలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు దందా విచ్చలవిడిగా సాగుతోంది. అంగన్‌వాడీ టీచర్, ఆయాల నుంచి డబ్బులు తీసుకుంటున్నారు. ఒక్కో టీచర్ నుంచి 1000 రూపాయలు, ఆయాల నుంచి 500 రూపాయలు ఐసిడిఎస్ అధికారులు వారి నుంచి వసూలు చేస్తున్నారు. ఈ వసూలు చేసిన డబ్బుల నుంచి జిల్లాస్థాయి అధికారులకు కూడా డబ్బులు ముడుతున్నాయటా. ఎవరైనా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు డబ్బులు ఇవ్వకపోతే ఐసిడిఎస్ అధికారులు అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి తనిఖీలు చేపడుతున్నారు.

## ప్రశ్నించే గొంతును నొక్కుతున్న

# బిఆర్ఎస్ ప్రభుత్వం



2 లో..

**భయపెట్టి ఇంకెన్నాళ్లు పాలన చేస్తారు**

**సీఎల్పీ నేత భట్టి విక్రమార్క**

బెల్లంపల్లి, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో 16వ రోజు కొనసాగిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర బెల్లంపల్లి టూ గ్రౌండ నుంచి ప్రారంభమైన పాదయాత్ర లంబడి తండా తాళ్ల గురజాల, మాల గురజాల, బట్వానపల్లి, పెరకపల్లి, గుండ్ల సోమవారం, నార్వాయిపేట, మెట్పల్లిలో కొనసాగింది. ఈ పాదయాత్రకు అడుగడుగునా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి వీరతిలకం దిద్ది విక్రమార్క అడుగులో అడుగులు వేస్తూ ప్రజా ప్రభుత్వానికి కదం తొక్కారు. బట్వానపల్లిలో చిన్న పిల్లలు భట్టి విక్రమార్క వెంట మేము సైతం అంటూ పెరకపల్లి వరకు మండుటెండను లెక్కచేయకుండా పాదయాత్ర చేసి అందరిని ఆశ్చర్యపరిచారు.

యువత మంచి చదువులు చదివి

# ఉన్నత స్థాయికి వెళ్లాలి



2లో..

**ఎటువంటి సహాయమైనా పోలీసులను అడగవచ్చు**

**పోలీస్ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటారు**

**సి.పి రెమా రాజేశ్వరి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త మంచిర్యాల జోన్, సబ్ డివిజన్ పరిధి జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్లి నగర్ గ్రామంలో జన్నారం పోలీస్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేసేలా చూడాలి



2లో..

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త : నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుచేయాలని శుక్రవారం ట్రాఫిక్ పోలీసులు, ట్రాఫిక్ సిగ్నల్స్‌కు సంబంధించిన నిర్వహణ కంపెనీ సిబ్బందితో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సమావేశం నిర్వహించారు.

విద్యతోపాటు మౌలిక

## వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి



2లో..

దండేపల్లి, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ అన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ అధికారుల వసూళ్ల దందా

(మొదటి పేజీ తరువాయి..)

చిన్న తప్పు ఏదైనా దొరికితే వెంటనే వారిపై చర్యలు తీసుకుంటున్నారు. ఈ విషయమై ఖానాపూర్ సిడిపివో సరిత స్పందిస్తూ తనకు ఎవరి వద్ద మామూళ్లు తీసుకోవడం లేదని, ఇలాంటి ఆరోపణలను కొట్టిపడేశారు. కొందరు మామడ మండలాన్ని ఖానాపూర్ ప్రాజెక్టు నుంచి తొలగించి నిర్మల్ ప్రాజెక్టులోకి కలిపేవిధంగా చేయుటకు ఇలా కొందరు వసూళ్ల దందా చేస్తున్నారని తన వరకు ఈ విషయం వచ్చిందని అన్నారు. కొందరు మామడ మండలంలో పనిచేస్తున్నారు. వారు స్థానికంగా ఉండడం లేదన్నారు. అలాంటి అంగన్‌వాడీ టీచర్లు తనపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. వారిపై సిడిపివో ఆగ్రహం వ్యక్తం చేశారు.

– అంగన్‌వాడీలను పర్యవేక్షణ చేయాలి : ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు సునారికారి రాజేష్




జిల్లాలోని అంగన్‌వాడీ సెంటర్లను పర్యవేక్షణ చేయక పోవడం విచారకరమైనదిగా చెప్పవచ్చు. ఈ డబ్బులు వసూలు చేయడం అనేది జిల్లా వ్యాప్తంగా జరుగుతున్నాయి. ఈ విషయమై సమగ్ర విచారణ చేసి సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## పది వార్షిక పరీక్షలను జిల్లాలో సజావుగా నిర్వహించాలి

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి:

ఏప్రిల్ 3వ తేదీ నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌తో కలిసి ఛీఫ్ సూపరింటెండెంట్ అఫ్ డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్, అదనపు శాఖ అధికారులు, సిట్టింగ్ స్క్వాడ్, రూట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 39 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 7,151 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని, ప్రతీ పరీక్ష కేంద్రంలో ఛీఫ్ సూపరింటెండెంట్ గదులలో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని, పరీక్షలలో విధులు నిర్వహిస్తున్న ప్రతీ ఒక్కరు బాధ్యతగా తమకు కేటాయించిన విధులను నిర్వర్తించాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఏప్రిల్ 3 నుండి 13వ తేదీ వరకు జరగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, విద్యార్థులు అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైతే వెంటనే చికిత్స అందించేందుకు వైద్య సిబ్బంది సమయానికి ముందే పరీక్ష కేంద్రాన్ని చేరుకునేలా ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతోపాటు పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని, పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధితశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్ష కోఆర్డినేటర్ ఉదయ్‌బాబు, పరీక్షల ముఖ్య పర్యవేక్షకులు, అదనపు పర్యవేక్షులు, స్క్వాడ్, రూట్ అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## ప్రశ్నించే గొంతును నొక్కుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం



(మొదటి పేజీ తరువాయి..)

హైదరాబాద్, వరంగల్ మంచి ర్యాల పంపిచండానికి సరైన ఆర్థిక స్తోమత లేనందున డిగ్రీతోనే చదువులు ఆపాల్సి వస్తుందని విద్యార్థులు మొర పెట్టుకున్నారు. కళాశాలలో ఆధ్యా పకులు సైతం లేరని గెస్ట్ లెక్చరర్స్ బోధిస్తున్నారని బెల్లంపల్లి నుంచి బట్వాన్‌పల్లికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నడుచుకుంటూ వస్తుండగా మార్గమధ్యంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ఎదురొచ్చి కళాశాలలో ఉన్న సమస్యలను వారికి విన్నవించుకున్నారు. 800మంది విద్యార్థులు ఉన్న ఈ కళాశాలలో వాష్‌రూమ్స్, లైబ్రరీ, ల్యాబ్, గ్రౌండ్, మంచినీటి వసతి లేవని, గ్రామీణ ప్రాంతాల నుండి కళాశాలకు వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం కూడా లేకపోవడం వల్ల నడుచుకుంటూ వస్తున్నామని విద్యార్థులు ఆవేదన చెందారు. సుమారు 60కిలో మీటర్ల నుంచి వస్తున్న తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలతో పాటు పీజీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. బెల్లంపల్లిలో పీజీ కళాశాల లేకపోవడంతో తమ తల్లిదండ్రులు చెప్పారు. ఈ కళాశాలలో చదివి బీసీ ఎస్సీ హాస్టల్ విద్యార్థులు తమ వసతి గృహాల్లో వాటర్ పెసిలిటి లేకపోవడం ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలన్ని ఆలకించిన భట్టి విక్రమార్క రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తప్పకుండా పిజి కళాశాల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే విద్యా వైద్యానికి ప్రాధాన్యత దొరికిందని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో కొత్త కాలేజిలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ తాను ప్రత్యేకంగా లేఖ రాస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. పాదయాత్రలో భాగంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణలో ప్రశ్నించే గొంతులను నొక్కుతూ భయభ్రాంతులకు గురిచేస్తుంది. బిఆర్ఎస్ ప్రభుత్వం భయపెట్టి ఇంకెన్నాళ్ళు పరిపాలన చేస్తారు.? తెలంగాణ లక్ష్యాలు నెరవేర్చని సిఎం కేసిఆర్ చేస్తాన్న రుణమాఫీ చేయలే, పంట నష్టపరిహారం ఇవ్వలే, నీళ్లు రాలే, పావలా వడ్డీ ఇవ్వలే, కొత్త కొలువులు రాలే, ఇవన్నీ ప్రజలకు ఇవ్వకుండా తెలంగాణ లక్ష్యం ఎట్లా నెరవేరింది. నాలుగు కోట్ల ప్రజల బతుకుల బాగుకోసమే తెచ్చుకున్నది ఈ తెలంగాణ. నలుగురు కుటుంబ సభ్యులు ఉన్న కేసిఆర్ ఫ్యామిలి బాగుకోసం అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకువచ్చిన అన్ని పథకాలు పెద్ద స్కాములే. కాళేశ్వరం, మిషన్ భగీరథ, ధరణి కూడా స్కామే రాష్ట్ర సంపద దోపిడి చేసింది. సరిపోలేదన్నట్టు ముఖ్యమంత్రి కుమార్తె ఎమ్మెల్సీ కవిత ఢిల్లీలో లిక్కర్ స్కాంకు పాల్పడిందని ఆరోపణలు వస్తున్నాయి. తొమ్మిది యేండ్ల తెలంగాణలో జరిగిన అభివృద్ధి బెల్టుషాపులు ప్రతి ఊర్లో నాలుగైదు ఏర్పాటు చేయడమే అన్నారు. మద్యం ఆదాయాన్ని 36వేల కోట్లకు పెంచి ప్రజలను మత్తులో ఉంచి దోపిడికి పాల్పడుతున్న టిఆర్ఎస్ ప్రభుత్వం. ఈ అభియోగాల నేపథ్యంలో తెలంగాణలో కూడా లిక్కర్ స్కామ్ జరిగిందన్న అనుమానాలు బలంగా ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. లిక్కర్ అమ్మకాల్లో ఎమ్మెల్సీ కవిత పాత్ర ఏంటి అని కవిత పాత్ర పై సమగ్రంగా విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

### యువత మంచి చదువులు చదివి
# ఉన్నత స్థాయికి వెళ్లాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి మంచిర్యాల, డీసీపీ సుధీర్ రామనాథ్ కేకన్‌లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. వీరికి సంప్రదాయా నృత్యం, డప్పు చప్పుళ్ల నడుమ గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మారుమూల గ్రామలైన అల్లి నగర్, దొంగపల్లి, మల్యాల, బొమ్మేన, పైడిపల్లి గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల యొక్క మంచి కొరకు పోలీస్ శాఖ తరుపున ఒక మంచి ఉద్దేశంతో ఒక్కడికి రావడం జరిగిందని, ఈ గ్రామంలో చాలా మంది చదువుకోనే యువతీ, యువకులు ఉన్నారు. మంచిగా చదువుకోవడానికి, ప్రభుత్వం ఉద్యోగం లేదా ఏదైనా మంచి ప్రైవేట్ ఉద్యోగం సాధించాలని పోలీస్ తరుపున మీకు కావలసిన సహాయ సహకారం అందిస్తామని ఉపాధికి సంబంధించి ఎటువంటి వాటిలోనైనా రాణించి సమాజంలో తమ గ్రామం అభివృద్ధి వైపు పయనించేలా కృషి చేయాలని సిపి తెలిపారు. ఈ ప్రాంతంలోని పిల్లలు పెద్ద స్థాయిలో బయటికి వెళ్లాలి మంచి ఉద్యోగంతో ముందుకు ఎదగాలి అన్నారు. ఊరిలో ఉన్నటువంటి యువకులు చదువుతున్నారు వాళ్ళందరికి కూడా మా పోలీస్ అధికారులు అందుబాటులో ఉంటారు. ఉద్యోగ పరంగా వాళ్ళకి పోటీ పరీక్షలకు చదువుకోవడానికి అవసరం ఉన్నటువంటి సహాయం చేస్తాం కోచింగ్ సెంటర్‌లో జాయిన్ చేయించడం వాళ్లకి కోచింగ్ మెటీరియల్ తెప్పించడం జరుగుతుంది. పోలీస్ తరుపున సహాయం మీకేం కావాలో తెలియచేయాలని తెలిపారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ తరుపున మమ్మల్ని మీరందరూ కూడా ఒక కుటుంబ సభ్యులుగా చూసుకొని మీకు అవసరం ఉన్నటువంటి సహాయం మమ్మల్ని అడగాలి అన్నారు. మారుమూల ప్రాంతంలో ఉన్న ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం తరుపున చాలా పథకాలు అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకువస్తే సంబంధించిన ప్రభుత్వ శాఖల వారితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం అన్నారు. గ్రామంలో 300 మంది మహిళలకు చీరలను, యువకులకు వాలీబాల్ కిట్స్ అందచేయడం జరిగింది. వారికి భోజనం ఏర్పాట్లు చేయడం జరిగింది. స్కూల్‌కి వెళ్లే చిన్న పిల్లలకు షూస్, చెప్పులు లేకుండా ఉండడం గమనించిన సిపి రెండు రోజులలో వారికి షూస్, చెప్పులు పంపిస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి తిరుపతి రెడ్డి, లక్షెట్టిపేట సిఐ కృష్ణ రెడ్డి, జన్నారం ఎస్సై సతీష్. సర్పంచ్, ఎంపీపీ, గ్రామ పటేల్, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేసేలా చూడాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగా లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని వెంటనే మరమ్మత్తులు చేయించి సిగ్నల్స్ పనిచేసేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నిర్వహణ, మరమ్మత్తులకు సంబంధించిన నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సీఐ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్సై దేవేందర్‌రెడ్డి ఉన్నారు.

## మల్లంపల్లి గ్రామపంచాయతీకి రాష్ట్రస్థాయి అవార్డు

### మంత్రులు కేటిఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావుల చేతుల మీదుగా అవార్డు అందుకున్న సర్పంచ్, కార్యదర్శి

ములుగు, మార్చి 31, ప్రభాతవార్త :

ములుగు జిల్లా, ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామపంచాయతీకి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ రాష్ట్ర స్థాయి అవార్డు కు ఎంపికైంది. ఈ మేరకు హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో శుక్రవారం మున్సిపల్ మరియు ఐటి శాఖ మంత్రి కెటిఆర్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుల చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ చంద కుమార స్వామి, పంచాయతీ కార్యదర్శి పోలు రాజు అవార్డు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి, ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, ములుగు డిపిఒ వెంకయ్యలు పాల్గొన్నారు.

### విద్యతోపాటు మౌలిక
# వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

దండేపల్లి మండలంలోని పెద్దంపేట గ్రామంలో మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా 20లక్షల రూపాయల నిధులు, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 22లక్షల రూపాయల నిధులతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను శుక్రవారం స్థానిక శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావుతో కలిసి ఆయన ప్రారంభించారు. అంతకుముందు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య ఉంటుందని నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని కలెక్టర్ అయ్యానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారికి ప్రభుత్వం ఉచితంగా అద్దాలు పంపిణీ చేయడమై కాకుండా శస్త్ర చికిత్సలు కూడా ఉచితంగా చేస్తుందని అన్నారు. తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వ పాఠశాలలకు అత్యధిక నిధులు మంజూరు చేస్తూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పిల్లలు చేసిన నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ జాడి మాధవి, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ మోటపలుకుల గురువయ్య, ఎంపిటిసి బోర్డు కమలాకర్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మండల విద్యాధికారి రవీందర్, విద్యాశాఖ నోడల్ అధికారి డాక్టర్ పర్వతి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జయప్రద, ఎంపీడీఓ మల్లేశం, ఉపసర్పంచ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించండి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సూచించారు. శుక్రవారం భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలెక్టర్ పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య చికిత్సలపై ఆరా తీశారు. ఎమర్జెన్సీ వార్డుకు వెళ్లి సిబ్బందితో మాట్లాడారు. మూడు షిఫ్టులవారీగా విధులు నిర్వహిస్తున్న నర్సులు విధుల్లో 9 మంది ఉండాల్సి ఉండగా, కేవలం ఇద్దరు మాత్రమే ఉండడంతో మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశుభ్రత అస్తవ్యస్థంగా ఉండడంతో మండిపడ్డారు. అసలే రోగాలతో వచ్చే రోగులకు ఈ అపరిశుభ్రత వాతావరణంలో మరింత రోగాల భారినపడే అవకాశం ఉందని, పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అదేవిధంగా అభివృద్ధి, మరమ్మత్తు పనులు త్వరగా పూర్తిచేసి రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అనంతరం పట్టణ శివారులోని బస్తీ దవాఖానా పనులను పరిశీలించారు. కాగా ఇక్కడి వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేయడం ఇది రెండోసారి. కలెక్టర్ వెంట తహసిల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, వైద్య సిబ్బంది ఉన్నారు.

## బాసర అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

**ముధోల్, ప్రభాతవార్త :**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని మహిళా సంక్షేమశాఖ చైర్మెన్ ఆకుల లలిత, నిర్మల్ జిల్లా పరిషత్ చైర్మెన్ విజయలక్ష్మిలు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ పూజారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం వారిని ఆలయ అధికారులు శాలువతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం

**లక్ష్మణచాంద, ప్రభాతవార్త :**



మండలంలోని ధర్మోరా గ్రామంలో శుక్రవారం పోషణ్ అభియాన్ కార్య క్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ ఆధ్వర్యంలో కార్య క్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్య క్రమం ముఖ్య ఉద్దేశం మానవుని నిత్య జీవితంలో చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యస్థాయిని ఏ విధంగా మెరుగు పర్చుకోవచ్చని తెలిపారు. గర్భస్థ దశ నుంచి మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యతనఉ గురించి చెప్పడం జరిగింది. ఆహారంలో చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా అనేక రకాల అనారోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చని అన్నారు. ప్రతీ ఒక్కరూ పోషకాలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీ స్త్రీలు బాలింతలు పూర్తి ఆరోగ్యంతో ఉండేందుకు శిశు మరణాలను తగ్గించడానికి కృషి చేస్తుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భాగ్యవతి, అంగన్‌వాడీ టీచర్లు, ఎస్‌హెచ్‌జి మహిళలు, పిల్లలు, తల్లులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు మౌలిక వసతులకల్పనకు ప్రభుత్వం కృషి

**దండేపల్లి, ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ అన్నారు. దండేపల్లి మండలం లోని పెద్దంపేట గ్రామంలో మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా 20లక్షల రూపాయల నిధులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా 22లక్షల రూపాయల నిధులతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను శుక్రవారం స్థానిక శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావుతో కలిసి ఆయన ప్రారభించారు. అంతకుముందు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య ఉంటుందని నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని కలెక్టర్ అయ్యానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారికి ప్రభుత్వం ఉచితంగా అద్దాలు పంపిణీ చేయడమై కాకుండా శస్త్ర చికిత్సలు కూడా ఉచితంగా చేస్తుందని అన్నారు. తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వ పాఠశాలలకు అత్యధిక నిధులు మంజూరు చేస్తూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పిల్లలు చేసన నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ జాడి మాధవి, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ మోటపలుకుల గురువయ్య, ఎంపిటిసి బోర్లు కమలాకర్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మండల విద్యాధికారి రవీందర్, విద్యాశాఖ నోడల్ అధికారి డాక్టర్ పర్వతి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జయప్రద, ఎంపీడిఓ మల్లేశం, ఉపసర్పంచ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్‌గా ఆడె అంబాజీ నియామకం

**సారంగాపూర్, ప్రభాతవార్త :**



సారంగాపూర్ మండల బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్‌గా ఆడె అంబాజీనఇ నియమించినట్లు శుక్రవారం నిర్మల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వెలిశాలి తిరుమల చారి తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా నియమించినందుకు బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ పార్టీకి తనవంతు అభివృద్ధికి కృషిచేస్తానని, కేంద్ర సంక్షేమ పథకాలు వివరించి రానున్న రోజులలో నిర్మల్ నియోజకవర్గంలో బిజెపి అధికారంలోకి రావడానికి కృషి చేస్తానని తెలిపారు. ఆడె అంబాజీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు

**- హాజరైన విడిసి అధ్యక్షులు ముత్యంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు**

**పెంబి, ప్రభాతవార్త :**



ముస్లింలు పవిత్రంగా నిత్యం నమాజులు చేస్తూ పవిత్ర మాసంగా భావించే రంజాన్ ఉపసవాస దీలక్షల నెల కావడంతో కాంగ్రెస్ పార్టీ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో పెంబి మండల ముస్లిం మైనార్టీలకు స్థానిక మసీదులో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ విందులో నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు ముత్యంరెడ్డి, మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్‌రెడ్డి, జవహర్ బాల్ మంచ్, జిల్ల అధ్యక్షులు తులాల శంకర్, పిఎసిఎస్ డైరెక్టర్ వసంత్, ఇస్మాయిల్, అబ్దుల్, మతిన్, అబ్జాల్‌ఖాన్, సోహెల్, మండల ముస్లింలు పాల్గొన్నారు.

## ఘనంగా తాటిగూడ నవమి జాతర

**- దూర ప్రాంతాల నఉంచి వచ్చి మొక్కులు తీర్చుకున్న భక్తులు**

**- హాజరైన ఎమ్మెల్యే రేఖానాయక్**

**పెంబి, ప్రభాతవార్త :**



మండలంలోని తాటిగూడ గ్రామంలో ప్రతీయేట శ్రీరామనవమిని పురస్కరించుకుని జగదాంబ దేవి ఆలయంలో రెండు రోజులు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహిస్తుంటారు. ఆలయ పూజారి ప్రకాష్ మహారాజ్ ఆధ్వర్యంలో రెండు రోజులు పూజలుచేసి పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. అనంతరం 3వ రోజు జాతరను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అలాగే ఈ సంవత్సరం కూడా నవమి ఉత్సవాలనఉ 3 రోజులు ఘనంగా జరిపారు. ఏళ్ల చరిత్ర కలిగిన ఆలయం కావడంతో ఇక్కడికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రతీయేట మొక్కులు తీర్చుకుంటారు.

**- ఆలయ అభివృద్ధికి రూ.2 లక్షలు మంజూరు, ఎమ్మెల్యే రేఖానాయక్**

జాతర ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా శ్యామ్‌నాయక్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కొరకు రూ.2 లక్షలు మంజూరు చేస్తానని ప్రకటించారు. ఈ ఉత్సవాలలో ఏఎంసి చైర్మెన్ పుప్పాల శంకర్, గ్రామ సర్పంచ్ తానాజీ, వైస్ ఎంపిపి గంగారెడ్డి, సర్పంచ్‌లు, రాజు, మహేంధర్, ఉప సర్పంచ్ విలాస్, నాయకులు కునుసోత్ విలాస్, గణేష్ పటేల్, టీకాజీ, గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## గోమాతకు పూజచేసిన మంత్రి అల్లోల

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో శ్రీరామ నవమి పర్వదినాన శుక్రవారం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి గోమాత సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోమాతకు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, అర్చకులు, ఆలయ కమిటి సభ్యులు ఉన్నారు.

## దుర్గామాత ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ

**లక్ష్మణచాంద, ప్రభాతవార్త :**

మండలంలోని కనకాపూర్ గ్రామంలోని దుర్గామాత ఆలయంలో రూ.16 లక్షల 50 వేల రూపాయలతో చేపట్టనున్న సీసీ ఫ్లోరింగ్, ఇతర అభివృద్ధి పనుల కోసం శుక్రవారం డిసిసిబి వైస్ చైర్మెన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి, వైస్ ఎంపిపి కల్పన రామ్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ సుక్కు రాజవ్వ, ముత్తన్నలు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో పీఎసిఎస్ వైస్ చైర్మెన్ రాజు, మాజీ సర్పంచ్ మేకల రాజేంధర్ యాదవ్, ఎండోమెంట్ ఏఈ వేణుగోపాలకృష్ణ, విడిసి సభ్యులు రాములు, జనార్ధన్, భీమేష్, వార్డు సభ్యులు, మేకల రాజేంధర్, లండరి శంకర్, మట్టేరి రాజ్‌కుమార్, దుర్గామాత ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనం

**కుభీర్, ప్రభాతవార్త :**



కుభీర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి ముధోల్ శాసన సబ్యులు విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో బెల్గాం సిరిపెల్లి తండా పల్సి తాండ, రంజిని సర్పంచ్, రంగ శివుని తాండ సోమేశ్వర్ తండా, బ్రహ్మేశ్వర్ తాండ శివదాస్‌నగర్ మూలాన నగర్, దార్ కుబీర్, డోడర్న తండాలు బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే జరుగుతుందని చెప్పారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, దళితబంధు దళిత బస్తీ లాంటి పెద్ద పెద్ద కార్యక్రమాలు బీఆర్ఎస్ ఘనతలే అని అన్నారు. ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో సీసీ రోడ్డుతో పాటు గెటార్లు ఆయా గ్రామాల్లో అభివృద్ధి చేయడమే బీఆర్ఎస్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ శాసన సభ్యులు విఠల్‌రెడ్డి, తెరాసా నాయకులు తూము రాజేశ్వర్, మండల అధ్యక్షులు అనిల్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గంగాచరణ్, వైస్ ఎంపిపి మొయినొద్దిన్, మార్కెట్ మాజీ చైర్మెన్ సంతోష్, కళ్యాణ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన ఆలయ అధికారులు

**ముధోల్, ప్రభాతవార్త :**

బాసర శ్రీజ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధిలో భాగంగా నిర్మించాల్సిన ప్రణాళిక కోసం కేంద్ర ప్రభుత్వ ప్రసాదం స్కీమ్ ద్వారా నిధులు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం కేంద్ర మంత్రి కిషన్‌రఎడ్డిని ఆలయ ఈవో విజయరామారావు, చైర్మెన్ శరత్‌పాఠక్‌లు కలిశారు. ఈసందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఈవో పేర్కొన్నారు. ఇందులో ఆలయ అర్చకులు సంజీవ్ మహారాజ్, బీజేపీ నేత సతీశ్వర్‌రావు తదితరులున్నారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

జన్నారం, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. జన్నారం మండలంలోని మురిమడుగు, జన్నారం, చింతగూడ గ్రామలకు చెందిన పలువురుకి కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరు అయిన ఒక కోటి పన్నెండు లక్షల రూపాయల విలువగల చెక్కులను శుక్రవారం రోజున ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోసం సిఎం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. అని పేద ఆడబిడ్డల కోసం కళ్యాణ లక్ష్మీ పథకం ప్రవేశ పెట్టి పేద కుటుంబాలకు ఆండగా నిలిచారని అన్నారు. అడగందే అమ్మైనా అన్నం పెట్టడం లేదని కానీ సిఎం కేసిఆర్ అడగక ముందే ప్రతి ఇంటికి సంక్షేమ పాలన అందించేందుకు కృషి చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చింత గూడ సర్పంచ్ అరె జ్యోతిశిరీష్, మురిమడుగు సర్పంచ్ గంగాధర్ గౌడ్, తహాసిల్దార్ కిషన్, పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుర్రం రాజారాం రెడ్డి, సులువ జనార్ధన్, ఎంపీటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు రియాజోద్దిన్, వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, కోఆప్షన్ సభ్యులు మునవర్ అలీఖాన్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్లు ముత్యం సతీష్, శ్రీపతి బుచ్చన్న, పోనకల్ జన్నారం గ్రామాల ఉపసర్పంచులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, జంగం రవి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గొట్ల రాజేష్ యాదవ్, డైరెక్టర్లు రజాక్, నర్సాగౌడ్, వెంకటేష్, సదన్న, మౌలానా, బివిఎస్ నాయక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయుటకు చర్యలు

**-కలెక్టర్ బదావత్ సంతోష్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



మార్చి 16 నుండి 21వ తేదీ వరకు కురిసిన అకాల వర్షాల వలన జిల్లాలో పంట నష్టం కలిగిన రైతులకు ఎకరానికి 10వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేసేందుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ బదావతన సంతోష్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, జిల్లా ఉద్యానవన అధికారి వి. ఉదయ్ కుమార్‌తో కలిసి వ్యవసాయ, విస్తరణాధికారులతో ప్రకృతి వైపరీత్యం, పంట నష్టంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 16 నుండి 21 వతేదీ వరకు జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా పంట నష్టానికి గురైందని, ఈ మేరకు క్షేత్ర స్థాయిలో పర్యటించి వ్యవసాయ, విస్తరణాధికారులు, ఉద్యానవన శాఖ అధికారుల సమన్వయంతో నిస్పక్షపాతంగా విచారణ జరిపి 33 శాతం పంట దెబ్బతిందని నిర్ణీత ప్రొఫార్మాలో అందించిన నివేదిక ఆధారంగా అర్హులైన వ్యవసాయదారుల జాబితా రూపొందించి ఏప్రిల్ 2వ తేదీ సాయంత్రంలోగా అందించాలని అధికారులను ఆదేశించారు. జాబితా రూపొందించడంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం, అలతస్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత ప్రొఫార్మాలో పొందుపరిచిన విధంగా వ్యవసాయదారుని పూర్తి పేరు, తండ్రి/భర్త పేరు, కుల, భూమి సర్వే నంబర్, విస్తీర్ణం, పంట రకం, దెబ్బతిన్న పంట వివరాలు, ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా నంబర్, ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్, మొబైల్ నంబర్ సహా పూర్తి వివరాలను స్పంష్టంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నేరుగా రైతు ఖాతాలోనే దెబ్బతిన్న పంటకు పరిహారంగా ఎకరానికి 10వేల రూపాయల చొప్పున జమ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో దెబ్బతిన్న పంట పరిశీలన కోసం 5 మంది జిల్లా స్థాయి అధిఒకారులను నియమించడంతో పాటు జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని ఆదేశించారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సమస్యలపై అవగాహన సదస్సు

**-మహిళల జీవితాలను అందంగా, అద్భుతంగా మలుచుకోవాలి**


**-సఖీ మంచిర్యాల జిల్లా కేంద్రం అడ్మినిస్ట్రేటర్ ఏ.శ్రీలత**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



మహిళలు తమ జీవితాల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా తమ జీవితాలతో పాటు తమ కుటుంబాలను అందంగా, అద్భుతంగా మలుచుకోవాలని సఖి మంచిర్యాల జిల్లా కేంద్రం ఆడ్మినిస్ట్రేటర్ ఏ.శ్రీలత కోరారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రోజు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ కన్వీనర్ పి.శ్రీలత ఆధ్వర్యంలో మహిళా సమస్యలపై సఖి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్లుగా సఖి మంచిర్యాల జిల్లా కేంద్రం వివిధ విభాగాల వారు హాజరయ్యారు. సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ ఏ.శ్రీలత మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాల్లో నిలిచి కుటుంబాలకు గౌరవాన్ని పెంచాలని పిలుపు నిచ్చారు. కుటుంబాలను చక్కగా చూసుకుంటే అంతా బాగుంటుందని తెలిపారు. టెక్నాలజిని మంచికి ఉపయోగించాలి సఖి కేంద్రం లీగల్ కౌన్సిలర్ శైలజ మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో విరివిగా అందుబాటులోకి వచ్చిన టెక్నాలజీని వాడే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టెక్నాలజీ రూపంలో మంచి ఎంత జరుగుతుందో, చెడు కూడా అంతే జరిగే అవకాశాలు ఉన్నందున సక్రమంగా వినియోగిం చుకోవాలని పేర్కొన్నారు. మహిళలకు సంబంధించిన 498, ఫోక్సో తదితర చట్టాల గురించి వివరించారు. సఖి కేంద్రం సైకో సోషల్ కౌన్సిలర్ ఎం.జ్యోతి మాట్లాడుతూ యువతులు, మహిళలు తాము ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి సఖి కేంద్రాన్ని సంప్రదించినట్టయితే చక్కని పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్రల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి కేంద్రం మహిళల విషయంలో ఉత్తమ ఫలితాలను ఇస్తుందని వివరించారు. మహిళలు ఇళ్లలో, ఉద్యోగాల్లో పడే ఇబ్బందులు ఎదుర్కోవాలి బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.గోపాల్ మాట్లాడుతూ కళాశాల యువతులు తాము ఎదుర్కొంటున్నటువంటి వివిధ రకాల సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. సామాజికంగా నిలదొక్కుకుంటే యువతుల జీవితాలు అద్భుతంగా ఉంటాయని వివరించారు. ఆ దిశగా ముందడుగు వేయాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలందరూ సాటి మహిళలకు రకరకాల విషయంలో సహకరించాలని పిలుపునిచ్చారు. చట్టాలు ఉన్నది మహిళల అభ్యున్నతి కోసమేనని తెలిపారు. వాటిని దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అమ్మాయిలు అన్ని విషయాల్లో అత్యంత అప్రమత్తంగ ఉండాలని సూచించారు. చదువులో ముందుండాలని పిలుపునిచ్చారు. కుటుంబ గౌరవాన్ని పెంచే విధంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏం.గోపాల్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్, ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ కన్వీనర్ పి.శ్రీలత, సఖి మంచిర్యాల జిల్లా కేంద్రం అడ్మినిస్ట్రేటర్ ఏ.శ్రీలత, లీగల్ కౌన్సిలర్ ఎస్.శైలజ, సైకో సోషల్ కౌన్సిలర్ ఎం.జ్యోతి, కమిటీ సభ్యులు జి.మోహన్, యస్ శ్రీనివాస్, ఎం ఏ రేష్మ, కళాశాల ఆధ్యాపకులు, ఆధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మంచిర్యాల వార్త



# పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం

నస్పూర్, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 6 పూర్తి సర్వీస్ కాలం పని చేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు కొప్పుల చంద్రయ్య, చీమల ప్రకాష్‌లను గని మేనేజర్ ఇ. తిరుపతి శాలువా, పూలమాలలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గని మేనేజర్ ఇ.తిరుపతి మాట్లాడుతూ కార్మికులు సూపరాన్యుయేషన్ పదవీ విరమణ చేసిన చివరి రోజునే వారికి రావలసిన టర్మినల్ బెనిఫిట్స్‌ను అందజేయాలనే కంపెనీ లక్ష్యానికి అనుగుణంగా గ్రాట్యుటీ, ఎఫ్.బి.ఐ.ఎస్, పెన్షన్ వివరాలు అందజేయడం జరిగిందన్నారు. సుధీర్ఘ సర్వీసులో రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులు నిర్వహించినందుకు పదవీ విరమణ పొందిన ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగతా ఉద్యోగులు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గని రక్షణాధికారి కాడాసి శ్రీనివాస్, డిప్యూటి మేనేజర్ మరి కొమురయ్య, పిట్ ఇంజనీర్ ఎ.శ్యామ్ కుమార్, ఇంజనీర్ ఆర్.మహేష్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కే. సునిల్ కుమార్, పిట్ సెక్రటరి చిలుముల రాయమల్లు, టిబిజికెఎస్ నాయకులు వి.కుమార స్వామి, ఇప్ప భూమయ్య, ఎఐటియుసి నాయకులు,ముష్కె సమ్మయ్య, సంగం సదానందం, కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లీశ్వరికి రూ.30వేలు సీఎం రిలిఫ్ ఫండ్

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



చెన్నూర్ నియోజకవర్గం రామకృష్ణాపూర్ పూరపాలక సంఘం పరిధిలోని 20వ వార్డు కౌన్సిలర్ అనిల్ రావు ఆద్వర్యంలో శుక్రవారం రోజు జోగుల మల్లీశ్వరికి రూ.30వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ వారికి త్వరగా చెక్ అందచేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కి కృతజ్ఞలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ జంగం కల, వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి జియం బదిలీ

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి ఏరియాలో గత మూడు సంవత్సరాలుగా ఎనలేని సేవలందిస్తున్న జియం చింతల శ్రీనివాస్ శుక్రవారం బదిలీ అయ్యారు. శుక్రవారం జియం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తను పదవి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి బొగ్గు ఉత్పత్తిని గణనీయంగా పెంచడం జరిగిందని రక్షణ విషయంలో కూడా అనేక చర్యలు తీసుకోవడం జరిగిందని మందమర్రి ఏరియాలో సంస్థను లాభాలలో నడిపించడానికి కృషి చేసినటువంటి కార్మికులకు, యూనియన్ నాయకులకు తన తోటగి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజెశారు. ఆయనను రామగుండం ఏరియా ఆర్జీవన్‌కు బదిలీ చేశారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# పోడు పట్టాల పంపిణీకి సిద్ధంగా ఉండాలి

## -జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :

గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన భూముల పట్టాల పంపిణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వచ్చిన దరఖాస్తులను పరిశ్రులించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులను గుర్తించి పట్టాల పంపిణికి సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహతదేవరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో భద్రపరిచిన పోడు దరఖాసనఉతలను ఎస్‌డీఎల్,సీడిఎల్‌సి కమిటి ఆమోదించిన పోడు పట్టాల జాబితాను పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పోడు పట్టాలను పంపిణికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మణెమ్మ, ఆర్‌డిఓ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు



## మున్సిపల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, మున్సిపల్ కమీషనర్ అజయ్య ఆధ్వర్యంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాస్టిక్ నిషేదం మూలాల విభజన మరియు ప్రస్తుత పర్యావరణ పరిస్థితి అనే అంశంపై విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అదే విధంగా స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో భాగంగా ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీయర్ ప్రవీణ్‌కుమార్, శానిటరి ఇన్‌స్పెక్టర్లు శంకర్,బంగారు శ్రీనివాస్, సీఈఈ బృందం, జేకే పేపర్‌మిల్లు లిమిటెడ్ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

### కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు అనీల్ గౌడ్

తిర్యాని,ప్రభాతవార్త:



విద్యార్థులు కష్టం అనుకోకుండా ఇష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాజి అనీల్ గౌడ్ పేర్కొన్నారు.కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో తిర్యాని మండలంలోని తిర్యాని ఆశ్రమ పాఠశాల,జెడ్పి పాఠశాల,కెజిబివి,గురుకులం పాఠశాలలతో పాటు తిర్యాని మండలంలోని పదవ తరగతి చదువుతున్న 220 మంది విద్యార్థులందరికి అనీల్ గౌడ్ తన స్వంత ఖర్చులతో పరిక్ష ప్యాడ్‌లను పంపిణి చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో అత్యంత కీలకమైంది పదవ తరగతి అన్నారు.విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ప్రణాళిక బద్దంగా చదువుతూ ఉపాధ్యాయులు ఇచ్చే సలహాలను సూచనలను పాటిస్తూ ప్రశాంతంగా పరిక్షలు వ్రాసి మంచి జిపిఏలను సాధించి జిల్లాలోనే తిర్యాని మండలానికి మంచి పేరు తీసుకుని రావాలని ఆయన కోరారు.కాగా విద్యార్థులకు పరిక్ష ప్యాడ్‌లను పంపిణి చేసి వారిని ప్రోత్సహించిన అనీల్ గౌడ్‌ను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు చిత్తారి సాగర్,నాయకులు పెరుమాండ్ల వెంకటేశం గౌడ్,బొల్లం శంకర్,పున్నం కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ఇంద్రనగర్ యువకుడు

### - నేటి నుండి అంబలి పంపిణి ప్రారంభం

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి:



గత నాలుగు సంవత్సరాలుగా వేసవిల కాలంలో ప్రజల దాహారిన తీర్చేందుకు తమ ఇంటి వద్దనే అంబలి తయారు చేసి రెబ్బెన మండల కేంద్రానికి పనుల నిమిత్తం వచ్చే వారికి దాహార్తి తీరుస్తున్న దేర వినోద్ కుటుంబం. దేవర వినోద్ యువసేన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతీ ఒక్కరికి వారి వంతంగా గత 7 సంవత్సరాలుగా వయస్సుతో పని లేదు చేయడానికి మంచి మనస్సు ఉండాలనే సంకల్పంతో పలు రకాల సేవలను న రపజలకు అందిస్తూ ప్రతీ ఒక్కరి మనసులో ప్రత్యేక స్థానం సంపాదించుకొని యువతకు ఆదర్శంగా నిస్తున్నాడు. ప్రతీ సంతవ్సరం లాగా ఈ సంవత్సరం కూడా నేటి నుండి రెబ్బెన బస్‌స్టాప్ వద్ద అంబలి పంపిణి కార్యక్రమం ప్రారంభం కానుంది. కావున అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దేవర వినోద్ కోరారు.

## 17వ వార్డులో కంటి వెలుగు శిబిరం

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడుత కంటి వెలుగు శిబిరాన్ని పుర పరిధిలోని 17వ వార్డు రాజీవ్ చౌక్, వినాయక మండపం వద్ద శుక్రవారం రోజు వార్డు కౌన్సిలర్ రామిడి ఉమాదేవి-కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపలన చైర్ పర్సన్ జంగం కల ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ అందరూ కంటి వెలుగు ఉచిత శిబిరాన్ని వినియోగించుకోవాలి అని, శాస్త్ర చికిత్స అవసరమైన వారికి మంచిర్యాలలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేపించడం జరుగుతుందని తెలిపారు. అలాగే వార్డు సభ్యులందరూ కంటి పరీక్షలు చేపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, కమిషనర్ వెంకట్ నారాయణ, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఇంచార్జ్ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్‌ను తక్షణమే తొలగించాలి

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి పట్టణంలోని 2వ వార్డులో ఉన్న డంపింగ్ యార్డును తక్షణమే తొలగించాలని డంపింగ్ యార్డు స్థలాన్ని ఫుడ్ ప్రాసెసింగ్ జోన్‌కి కేటాయించి చాలా నెలలు అవుతుందని చెత్తని రోడ్డుపై వేసి కాల్చడం వలన పరిసరప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులకు, అనారోగ్యలకు గురువుతున్నారని ఈ సమస్యని ప్రత్యేకంగా దృష్టిలో ఉంచి పరిష్కరించాలని శుక్రవారం రోజున వార్డు కౌన్సిలర్ అప్సర్ షేక్ బెల్లంపల్లి మున్సిపల్ కమీషనర్ ఆకుల వెంకటేష్‌కు వినతి పత్రం అందజేశారు.

## పౌర హక్కులపై అవగాహన

పెంచికల్‌పేట్ ,ప్రభాతవార్త:




పెంచికల్‌పేట్ మండలంలోని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొండపల్లి గ్రామ పంచాయతీలో పౌర హక్కులపై తహసీల్దార్ సరిత అవగాహ సదస్సు నిర్వహించారు. ఇట్టి అవగాహన సదస్సులో ప్రసంగిస్తూ మన భారత రాజ్యాంగంలోని పౌరులకు గల హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించడం అవగాహన చేసుకోవడం మన బాధ్యత అందరూ వారి హక్కులను వారు తెలుసుకోవాలని గ్రామస్థులను కోరారు. ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ చట్టాల గురించి ప్రజలకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో తహసీల్దార్ సరిత, ఎస్ఐ విజయ్‌కుమార్, ఎంఆర్ఐ కె.సురేష్, కొండపల్లి సర్పంచ్ ఉపాసి సంజీవ్ , పంచాయతీ సెక్రటరి శ్రీకాంత్, ఏఈఓ శ్రీవిద్య, కొండపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

## బెజ్జూర్ వారసంత వేలం పాట పూర్తి

బెజ్జూర్ ,ప్రభాతవార్త:



బెజ్జూర్ మండల కేంద్రంలో ప్రతీ ఆదివారం నిర్వహించే వారసంత వేలంపాటను శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ కోట్రంగి శారద అధ్యక్షతన నిర్వహించారు. సిరాజ్, నజీముద్దీన్, మున్వర్‌ఖాన్, ఇగురపు వెంకటేష్, కుమ్మరి శంకర్, సామల వెంకటేశం దరావత్ డబ్బులు చెల్లించి వేలంపాటలో పాల్గొనగా సామల వెంకటేశం రూ. 3.28 లక్షలను పాడి వారసంతను సొంతం చేసుకున్నట్లు గ్రామ కార్యదర్శి తుకారాం తెలిపారు. దీంతో ఆయనను గ్రామ పంచాయతీ తరపున శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎస్ః వెంకటేష్, ఉప సర్పంచ్ రాజేష్, కారోబార్ వసంత్, పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సహకార సంఘం చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాన తీర్మానం

సిర్పూర్(టి) ,ప్రభాతవార్త:



సిర్పూర్(టి) మండలంలోని సహకార సంఘం కో ఆపరేటివ్ సొసైటి కార్యాలయంలో శుక్రవారం రోజున డైరెక్టర్ల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అధ్యక్షుడు, ఉపాధ్యాక్షులు, సభ్యులకు అందుబాటులో ఉండడం లేదని రైతులకు అందుబాటులో ఉండడం లేదని, రైతు సమస్యలు పట్టించుకోవడం లేదని సహకార సంఘం అవసరాల నిమిత్తం హాజరు కావడం లేదని ఇట్టి విషయాలను బట్టి 10 మంది డైరెక్టర్లు అవిశ్వాసము కనబరుస్తూ సీఈఓ రాకేష్‌కు అధ్యక్షుడు మానెపల్లి బాపు, ఉపాధ్యాయులు తుల్సిరాం పై అవిశ్వాన తీర్మాణము పెట్టి వినిపత్రాన్ని సీఈఓ రాకేష్ అందించడం జరిగింది. ఏకగ్రీవ తీర్మాణం చేయడం జరిగింది.

# ఎస్సీ వర్గీకరణ చేసే వరకు బీజేపీపై పోరు ఆగదు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




ఎస్సీ వర్గీకరణ చేసే వరకు బీజేపీపై పోరు ఆగదని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ కుడాల స్వామి మాదిగ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్రంలో అధికారంలోకి వస్తే వంద రోజులలో వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చిన బీజేపీ 8 సంవత్సరాలు గడుస్తున్నా వర్గీకరణ విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ మాదిగ, ఉపకులాలను అడుగడుగున మోసగించడం సిగ్గు చేటన్నారు. బీజేపీ పార్టీ మూల సిద్ధాంతకర్త దీన్ దయాల్ అంత్యోదయ కోరుకున్న విధంగా రాజ్యాంగబద్ధంగా ప్రతి అవకాశాలు ఫలాలు చిట్టచివరి వరకు అందాలని అతను కలలుగన్న ఆసిద్ధాంతానికి విరుద్ధంగా ప్రస్తుతం బీజేపీ పార్టీ వ్యవహరించడం బాధాకరమన్నారు. 28 ఏండ్ల దండోరా ఉద్యమానికి ప్రతి సందర్భంలోనూ సంపూర్ణంగా అండగా ఉన్నామని ప్రకటిస్తూ లేఖలు రాసిన బీజేపీ కిందిస్థాయి నుంచి అయితే అగ్రస్థాయి నేతల వరకు ఎస్సీ వర్గీకరణకు మద్దతు ప్రకటించి ఇప్పుడు మౌనం వహించడం మాదిగలను మోసం చేయడమేనన్నారు. తక్షణమే ఇచ్చిన మాట ప్రకారంగా ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి మాదిగ, ఉపకులాలకు న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ దక్షిణాది రాష్ట్రాలలో బీజేపీకి నుంచి పెద్ద ఎత్తున రాజకీయ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కో కన్వీనర్ కాంబ్లే బాలాజీ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ, కరెం రవిమాదిగ, దాసరి రాం ప్రసాద్ పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని భోరజ్ రామాలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న పాల్గొన్నారు. అనంతరం మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా ఆలయాన్ని రంగురంగుల పూలు, విద్యుత్ కాంతులతో అలంకరించారు. సీతారాములకు పట్టు వస్త్రాలు, ఆభరణాలు ధరింపజేసి పల్లకిలో ఊరేగించారు. కళ్యాణం అనంతరం ప్రత్యేక పూజలు చేపట్టి తులాభారాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జైనథ్ మండల ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, ఎంపీటీసీ మహేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎన్ దేవిదాస్, ఆలయ కమిటీ చైర్మన్ సీహెచ్ రవీందర్‌లతో పాటు ప్రజలు, భక్తులు అనేక సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పంటనష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

**-ఆందోళన చేపట్టిన రైతులు**

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని కనుగుట్ట, పొచ్చెర గ్రామాలకు చెందిన రైతులు నష్టపరిహారం చెల్లించాలని శుక్రవారం పొచ్చెర క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు పై బైటాయించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల చేతికొచ్చిన పంటలు తీవ్రంగా నష్టపోయి అవస్థలు పడుతుంటే సర్వే కోసం అని వచ్చిన వ్యవసాయ విస్తరణ అధికారులు పచ్చిగా ఉండి కింద పడిపోయిన పంటలకు మాత్రమే పరిహారం వస్తుందంటూ, మిగితా పంటలకు రాదంటూ అనడం సరికాదన్నారు. ఎదో తూ తూ మంత్రంగా సర్వేలు చేయడంతో ఆగ్రహానికి గురై రోడ్డెక్కామన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కచ్చితంగా పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని, లేని యెడల ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. పోలీసులు ఎంత వారించిన వినకుండా రైతులు తమ నిరసన వ్యక్తం చేశారు.

## విద్య అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట

**-బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్**

ఉట్నూర్, ప్రభాతవార్త:



విద్యాభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ అన్నారు. గురుకుల పాఠశాలలో నాణ్యమైన భోజన వసతి కల్పిస్తూ మంచి విద్యను అందించేలా కృషి చేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్‌యే అని కొనియాడారు. అదేవిధంగా ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న సీఆర్‌టీలకు వేసవి సెలవుల్లో కూడా వేతనాలు చెల్లించేలా సీఎం ఆదేశాలు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు తన్నీరు సతీష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భీమన్న, సోషల్ మీడియా నాయకులు బాబా శ్యామ్‌టైగర్, క్రాంతి, శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయవార్షికోత్సవం

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహానికి పట్టు వస్త్రాలతో అలంకరించి పూలమాలలతో ఎంతో రంగరంగ వైభవంగా పచ్చని పందిళ్లతో పచ్చని దోరణాలతో వేడుకలు ఘనంగా జరిపించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల మేలుకోసమే అంగన్‌కేంద్రాలు

ఉట్నూర్, ప్రభాతవార్త:

ప్రజల మేలుకోసమే ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేసిందని ఉట్నూర్ మండల ఎంపీపీ జైవంత్‌రావు అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఉట్నూర్ మండలంలోని లక్కారం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా గర్భిణీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని పులిమడుగు గ్రామ పంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా న్యాయక్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉట్నూర్ మండల ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ డావ్లే బాలాజీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సహకరించాలని, ఒదరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. టెస్టులతో పాటు కళ్లద్దాలు ఉచితంగా ఇస్తున్నారని ఎంపీపీ అన్నారు. కార్యక్రమంలో సాలెవాడ ఎంపీటీసీ సలగర్ రవీందర్, గ్రామ సర్పంచ్ జాదవ్ సరిత, శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి రూ.1,01,111 విరాళం

తాంసి, ప్రభాతవార్త:




మండలంలోని కప్పర్ల గ్రామంలో నూతనంగా చేపడుతున్న రామాలయం నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మీ ట్రేడర్స్ యజమాని, కేశెట్టి రాంకిషన్ తన వంతుగా శుక్రవారం అత్యధికంగా రూ.1,01,111 నగదు విరాళం అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సదానందం, మాజీ సర్పంచ్ నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేందర్, వీడీసీ చైర్మన్ అశోక్, వైస్ చైర్మన్ మహేందర్, మాజీ వీడీసీ చైర్మన్ శేఖర్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సెంట్‌పాల్ రికగ్నేషన్ రద్దు చేయాలి

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని సెంట్ పాల్ పాఠశాలలో శుక్రవారం హనుమాన్ మాల ధరించి రావద్దనడం పాఠశాలకు మిషనరీ సెంట్ పాల్ రికగ్నేషన్ రద్దు చేయాలని టీజీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ కొట్టూరి ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లాలో ఇది రెండోసారి ఘటన జరిగిందని, పాఠశాలలు అన్ని మతాలను గౌరవించాలని, 6వ తరగతి అభినవ్‌పై జరిగిన ఘటనకు స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సోమవారం జిల్లా కలెక్టర్‌కు కలుస్తామని తెలిపారు.

# ప్రకృతితో స్నేహం పక్షులకు సాయం తప్పనిసరి చేయాలి

సారంగాపూర్, ప్రభాతవార్త :



ప్రకృతితో స్నేహం- పక్షులకు సాయంలో భాగంగా సారంగాపూర్ మండలంలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల(జాం) పాఠశాలలో శుక్రవారం రోజున ప్రకృతి, పర్యావరణ, మొక్కలు, పక్షులు, పశువుల గురించి విద్యార్థులకు జక్కుల వెంకటేష్, సెరే రమణ అవగాహన కల్పించారు. ప్లాస్టిక్, జల, మృత్తిక, గాలి, శబ్ద కాలుష్యం గురించి చెప్పారు. ఇచ్చట ఉన్నటువంటి మొక్కలకు మట్టితో తయారుచేసిన నీటి తొట్టెలను ఏర్పాటుచేయాలని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతీ విద్యార్థి వారి ఇంటివారికి ఫోన్ చేసి నీటి తొట్టెలు, బర్డ్ ఫీడర్లు ఏర్పాటుచేసేలా కృషిచేయాలని కోరారు. వేసవికాలంలో పక్షులకు జంతువులకు ఆహారం నీరు దొరకక అల్లాడిపోతున్నందున మనవంతు సహాయంగా కొన్ని తిండి గింజలు, ఒక పాత్రలో నీరుపోసి ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.రమా కళ్యాణి, వైస్ ప్రిన్సిపాల్ స్వరూప రాణి, ఉపాధ్యాయుల బృంధం, వాడల్ ఐ.బాలకృష్ణ, వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

## శోభయాత్ర విజయవంతం

**-ఉత్సవ సమితి అధ్యక్షుడు రాళ్లబండి మహేంద్ర**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో చేపట్టిన శోభయాత్ర విజయవంతమైనట్లు ఉత్సవ సమితి అధ్యక్షుడు రాళ్ల బండి మహేంద్ర అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శోభాయాత్రకు సహకరించిన పోలీస్ యంత్రాంగానికి, మీడియాకు విజయవంతం చేసిన హిందూ బంధువులకు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే హిందూవులందరూ ఐక్యతగా ఉండి ప్రతి చిన్న విషయంలో అందరూ ఐక్యత చూపెట్టాలన్నారు. కార్యక్రమంలో శ్రీరాముని ఉత్సవ సమితి నాయకులు గంద్రత్ మహేందర్, సాయి సురేందర్, మనోజ్‌పవర్, అభియాదవ్, సూర్యకిరణ్ పాల్గొన్నారు.

## కామోల్‌లో మల్లయోధుల కుస్తీ పోటీలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా భైంసా మండల కేంద్రంలోని కామోల్ గ్రామంలో శ్రీరామ నవమిని పురస్కరిం చుకుని ఆలయ కమిటి, గ్రామ స్థుల ఆధ్వర్యంలో శుక్రవారం రోజు మల్లయోధులకు కుస్తీ పోటీలు నిర్వహించారు. శ్రీరామ నవమి జాతర వేడుకల సందర్భంగా వచ్చే భక్తులకు అన్న దానం, మంచినీటి సౌకర్యం కల్పించామని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. తెలంగాణ, మహారాష్ట్ర నుంచి మల్లయోధులు అధిక సంఖ్యలో పాల్గొని, కుస్తీ పోటీల్లో తలపడ్డారు. పోటీలు తిలకించడానికి ప్రజలు దీనిని తిలకించడానికి పెద్దఎత్తున పాల్గొన్నారు. గెలుపొందిన వారికి వెండి కడియం, 5100 రూపాయల నగదు అందజేయనున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్తవ్వ అమెంధర్‌రెడ్డి, ఉప సర్పంచ్ పొల్కం శ్రీనివాస్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

ప్రభాతవార్త,ఆసిఫాబాద్ ప్రతినిధి :



ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ప్రసూతి వార్డు, విజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, గర్భిణీలు, ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకునే విధంగా ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఫిబ్రవరి నెలలో 28, మార్చి నెలలో 21 ప్రసవాలు జరిగాయని, సంబంధిత అధికారులను ఆసుపత్రి అధికారులు సక్రమంగా నిర్వహించాని తెలిపారు. త్వరలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభం అవుతున్నందున జిల్లా సుపత్రిలో 330 పడకలు ఏర్పాటు చేసి వార్డుల వారిగా అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుదని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయాన్ని తనిఖీ చేసి కార్యాలయ గోదాములలో మందుల నిర్వలు ఉన్నందున వాటిని 2 రోజులలో లోగా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు స్వామి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ నాగార్జు చారి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జియం చేతుల మీదుగా హాల్ టికెట్లు పంపిణి

మందమర్రి, ప్రభాతవార్త



శుక్రవారం మందమర్రి సింగరేణి హైస్కూల్లో ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని విద్యార్థులకు హాల్ టికెట్స్, పరీక్ష ప్యాడ్స్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జీవితంలో చదువును మించిన ఆయుధం ఇంకొకటి లేదని మంచిగా చదువుకొని జీవితంలో మీ తల్లిదండ్రుల కలలు నిజం చేయాలని చదువు ద్వారా సాధించలేనిది ఏమీలేదని సింగరేణి సంస్థ సింగరేణి విద్యాసంస్థల ద్వారా సింగరేణి ఉద్యోగుల పిల్లలకు మంచి విద్యను అందిస్తుందని సింగరేణి విద్యాసంస్థలో చదువుకున్న ఎంతోమంది ఈరోజు జీవితంలో ఎన్నో విజయాలు సాధించి అనేక దేశాలలో మంచి ఉద్యోగాలలో స్థిరపడ్డారని ఎంతో మంది ఉన్నత స్థాయిలో ఉన్నారని వారందరిని మీరు ఆదర్శంగా తీసుకొని పరీక్షలు మంచిగా రాసి 100శాతం రిజల్ట్ తీసుకువచ్చి సింగరేణి విద్యాసంస్థలకు ఉపాధ్యాయులకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుందర్ రావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగహన కలిగి ఉండాలి

**-కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**

**-ప్రతి నెల 30న పౌర హక్కుల దినోత్సవం నిర్వహణ**

**-పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ డిజిపి ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రతి నెల 30వ తేదీన పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి తెలిపారు. రామగుండం కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి నెల మొదటి 3 వారాల్లో పోలీస్ అధికారులు గ్రామాలు సందర్శించి, నెల చివరన 30వ తేదీన పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికి అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరాని తనాన్ని, కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు , ఎస్సీ, ఎస్టి, కులాల వారిని చైతన్య పరుచటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్ని కులాలకు చెందిన వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి 1989 చట్టం యొక్క విశిష్టత, వినియోగించే విధానంల గురించి, పిఓఏ(పోక్సో చట్టం), పిసిఆర్(పౌర హక్కుల రక్షణ చట్టం) చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామల్లో ఇంకా కుల వివక్ష, అంటరానితనం, దళితుల భూవివాదాలు, మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు. కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమాతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐక్యమత్యంగా ఉండాలని సిపి తెలిపారు.

## అర్బన్ పార్కు చుట్టూ కంచె వేయించిన ఫారెస్ట్ అధికారులు

**-అడ్డు చెప్పిన చించోలి గ్రామస్తులు**

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని చించోలి గ్రామ పరిధిలో అర్బన్ పార్క్ చుట్టూ శుక్రవారం అటవీశాఖ అధికారులు కంచెను వేస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. తమ చేనులకు వెళ్లే దారిని మూసివేయడం పట్ల వారి ఆగ్రహం వ్యక్తం చేశారు. కంచె నిర్మాణాన్ని అడ్డుకున్నారు. దీంతో అధికారులకు, గ్రామస్తులకు వాగ్వివాదం చోటు చేసుకుంది. పోలీసులు వచ్చి గ్రామస్తులను శాంతింపజేశారు.

## చిరుధాన్యాలు, ఆకుకూరలతోనే సంపూర్ణ ఆరోగ్యం

కుభీర్, ప్రభాతవార్త :



చిరుధాన్యాలు, ఆకుకూరగాయాలతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శోభ అన్నారు. శుక్రవారం రోజు కుభీర్ మండల కేంద్రంలోనఇ ఎస్సీ వాడలో గల పాఠశాలలో ఆమె మాట్లాడారు. సమాజంలో దొరికే చిరుధాన్యాలు, ఆకు కూరలతో వంటలను తయారుచేసి పిల్లలకు అందించినట్లయితే వారికి మంచి విటమిన్లు లభిస్తాయని, దీంతో ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలియజేశారు. ఈ చిరుధాన్యాలు, పోషణ్ పక్వాడ్ కార్యక్రమం చిరుధాన్యాలు, వాటి రకాలు ఉపయోగాల గురించి వివరించారు. గర్భిణీలు, బాలింతలకు కిశోర బాలికలకు వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం వారికి బహుమతులు అందజేశారు.

